జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 9-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 269 పేజీలు: 4 వెల : రూ.7



## ఆదాయంపై ఉన్న శ్రద్ధ..
# భక్తులపై లేదేం?







* ఆదిత్యాలయంలో పక్షం రోజులుగా అందుబాటులో లేని తాగునీరు * దిష్టిబొమ్మల్లా ఫ్రిజ్‌లు * వేసవి దృష్ట్యా నీటికి ఇబ్బందులు పడుతున్న భక్తులు * ఇదేంటని అడిగితే ఈవోకు ఫిర్యాదు చేయాలంటున్న సిబ్బంది * దేవస్థానం అధికారులు, సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 8 (వార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో భక్తులకు తాగునీరు అందక అల్లాడుతున్నారు. ఆలయానికి ఉత్తరాంధ్ర నుంచే కాకుండా ఒడిశా నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. ఆదివారం ఈ రద్దీ మరింత అధికంగా ఉంటుంది. రద్దీ దృష్ట్యా క్యూలైన్లలో భక్తులు వేచివుండాల్సిన పరిస్థితి ఉంది. ఎండలు ఎక్కువగా ఉండడంతో భక్తులు నీటికోసం నానావస్థలు పడుతున్నారు. ఆలయం లోపం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫ్రిజ్‌లు గత 15 రోజులుగా పనిచేయడం లేదు. వీటిని సరిచేసే నాథుడే లేడన్న విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తోంది. ఆలయ ఆవరణలో భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమంలో ఆలయాధికారులు చేపడుతున్నారు. స్వామి వారి అన్న ప్రసాదం తినేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివెళుతున్నారు. అక్కడ కూడా నీటి సదుపాయం లేకపోవడంతో కొందరు ఇంద్రపుష్కరిణికి వెళ్లి చేతులు శుభ్రం చేసుకుంటున్నారు. అన్న ప్రసాదం పెట్టే భవనం వెలుపల డ్రమ్ముల్లో నీటిని పెట్టి ఆలయాధికారులు చేతులు దులిపేసుకుంటున్నారు. అక్కడ భక్తులు చేతులు కడగడం వల్ల ఆ ప్రాంతమంతా బురదగా మారుతోంది. ఆ నీరంతా తిరిగి ఇంద్రపుష్కరిణిలోకి వెళుతోంది. దీన్ని చూసిన భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఆదాయంపై ఉన్న శ్రద్ధ భక్తులకు సదుపాయాలు కల్పించడంలో దేవస్థానం అధికారులు, సిబ్బందికి ఉండడం లేదని ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ సిబ్బందికి నీటి విషయమై ఫిర్యాదు చేసేందుకు కొందరు వెళ్లగా ఈవో దృష్టికి తీసుకువెళ్లాలని, చెబుతున్నారే తప్ప భక్తులు సంతృప్తి చెందేలా కొందరు సిబ్బంది సమాధానం చెప్పడం లేదు. ఆలయంలో కనీసం ఫిర్యాదు బాక్సు కూడా ఏర్పాటు చేయలేదు. సూర్యనారాయణస్వామికి ఒక్క ఆదివారం రోజే ప్రత్యేక దర్శనం టిక్కెట్ల విక్రయం, కేశఖండన.. ఇలా లక్షల్లో ఆదాయం వస్తుంది. దాతలు సైతం ఆలయాభివృద్ధికి పెద్ద ఎత్తున నగదు ఇస్తున్నారు. హుండీల్లోనూ అధికంగానే ముడుపులు పడుతున్నాయి. అయినప్పటికీ భక్తులకు మౌలిక వసతుల కల్పనకు ఆలయాధికారులు, అర్చకులు ముందుకురాకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## ప్రతి పోలీస్‌స్టేషన్‌లో..
# ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు

* మహిళ భద్రతే.. మొదటి ప్రాధాన్యత * స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుంది * ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి * మహిళా పోలీసులకు ఉచిత వైద్య శిబిరం



**శ్రీకాకుళం, మార్చి8 (వార్త):** మహిళల భద్రతకు జిల్లా పోలీసు యంత్రాంగం మొదటి ప్రాధాన్యమిస్తుందని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులకు జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచితం మెగా మహిళా వైద్య శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని మహిళలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే పరిపూర్ణమైన ప్రగతి సాధించగలమన్నారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో గతవారం రోజులుగా పలు పోటీలు నిర్వహించామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి మహిళ తగినంత శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ కేవీ రమణ, డీఎస్పీలు సీహెచ్ వివేకానంద, ఎల్.శేషాద్రి, పైడిపు నాయడు, ఈశ్వరరావు, సత్యనారాయణ, ఎస్సైలు హరికృష్ణ జనార్ధన్, రాము, సందీప్, ప్రవల్లిక, లక్ష్మి మహిళా పోలీసులు, మహిళా పోలీస్ సిబ్బంది, జెమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### నిర్భయంగా మీ సమస్యను తెలపండి

విద్యార్థులు నిర్భయంగా మీ సమస్యను తెలియజేయాలని జిల్లా పోలీసులు అండగా ఉంటారని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎచ్చెర్ల రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయంలో జాతీయ టెక్నో మేనేజ్మెంట్ ఫెస్ట్ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆపద సమయంలో తమను తాము కాపాడుకోవడానికి సెల్ఫ్ డెఫెన్స్‌లో శిక్షణ పొందాలన్నారు. ఆ దిశగా అన్ని కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్‌ని ప్రతి ఒక్కరు ఫోన్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్ వివేకానంద్, డైరక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామ కృష్ణ, డీన్ అకడమిక్స్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సి హెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె మోహన రావు,సీఐ ఎం అవతారం, ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మెగా డీఎస్సీ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు బి.సి స్టడీ సర్కిల్ శ్రీకాకుళం నందు మెగా డిఎస్సీ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ , శ్రీకాకుళం సంచాలకులు ఇ.అనురాధ తెలిపారు. టెట్‌లో అర్హత సాధించిన జిల్లా వాసులకు మాత్రమే బి.సి, ఈబీసీ కటగిరికి చెందిన అభ్యర్ధుల నుండి మెగా డిఎస్సీ పరీక్ష ఉచిత ఆన్లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలియజేశారు. టెట్ నందు ఉత్తీర్ణులైన ఉండవలెనని,టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని తెలిరు. ఆసక్తి గల అభ్యర్ధులు పది, ఇంటర్మీడియట్ ,డిగ్రీ మార్కుల జాబితాలు, కులఆదాయ ధృవపత్రం (2లక్షల లోపు), %బజు%మార్కుల జాబితా, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు తో శ్రీకాకుళం లో 80 ఫీట్ రోడ్, టిడిపి భవనం వెనుక ఉన్న ఎ.పి. బి.సి స్టడీ సర్కిల్, శ్రీకాకుళం కార్యాలయం నందు నేరుగా దరఖాస్తు చేసుకొనవలెను.దరఖాస్తులు మార్చి 10 వ తేది నుండి స్వీకరించుట జరుగును. వివరాల కొరకు ఫోన్ నెంబర్లు 7382975679 , 9295653489 ను సంప్రదించాలని తెలిపారు.

# ఎల్లమ్మ జాతర జనసంద్రం

**సంతబొమ్మాళి, మార్చి 8(వార్త):** చిన్న మర్రిపాడులో జామి ఎల్లమ్మ యాత్రకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. శనివారం జాతరకు ఉదయం నుండే చిన్నమర్రిపాడు స్థానిక ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని జోగి సమర్పించారు. సుమారుగా 50 వేలమంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారని, మర్రిపాడు కళింగ లేబర్ యూనియన్ ఈ జాతరను ఘనంగా నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు, యువకులు, లేబర్ యూనియన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంగులరాట్నం, జైంట్ వీల్, ఎలక్ట్రానిక్ రైలు వచ్చిన యాత్రికులకు పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజేతలకు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, మర్రిపాడు సర్పంచ్ ప్రతినిధి అట్టాడా రాంప్రసాద్ నగదు, షీల్డ్ ను అందించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నౌపడ, సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నారాయణస్వామి సింహాచలం గట్టి బందోబస్తు నిర్వహించారు.








**పోటెత్తిన భక్తులు**

**పలాస, మార్చి 8(వార్త):** పలాసలో ఎల్లమ్మ తల్లి జామీ యాత్రకు భక్తులు పోటెత్తారు. ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఎల్లమ్మ తల్లికి భక్తులు ధూప దీప నైవేద్యాలతో పాటు వేపాకు, బియ్యము, ముగ్రాట సమర్పించుకొని భక్తులు కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల నమ్మకం. ఈ యాత్రకు చుట్టుపక్కల పరిసర ప్రాంతంతో పాటు ఒడిస్సా, చతిస్గడ్, కోల్కత్తా తదితర ప్రాంతాల నుంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. వేకువ జాము నుంచి భక్తులుతో గుడి ప్రాంగణమంతా తిరణాలు తలపించాయి. కాశీబుగ్గ డివిజన్ అధికారి వి అప్పారావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనియా సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాసీబుగ్గ సిఐ పి సూర్యనారాయణ డి.ఎస్.పి ఆదేశాలను తప్పకుండా అమలు చేశారు. ముందస్తు చర్యలు వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితి రాకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం కొంతమంది వ్యాపారవేత్తలు మాజీ మిలిటరీ సంఘం నాయకులు భక్తులకు కోసం మజ్జిగ పులిహార అందించారు.

# రాష్ట్రంలో మద్యం ఏరులు

**-మద్యం పాలసీపైన కౌన్సిల్లో చర్చ**

**-పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు**

**కవిటి, మార్చి 8(వార్త):** రాష్ట్రంలో బెల్టు దుకాణాలు ద్వారా మద్యం ఏరులై పారుతున్నట్టు స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియా పాయింట్లో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం కొఠారి వద్ద ఉన్న కృష్ణ వైన్స్ నుంచి 1752 మద్యం బాటిళ్లు మత్స్యకార గ్రామాలకు పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో గత నెల 12వ తేదీన పోలీసుల దాడుల్లో అధికార పార్టీ కార్యకర్త దొరికిపోయాడు. ఆయనపై కేసు నమోదు చేశారు కానీ, సంబంధిత మద్యం దుకాణం పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నిజానికి ఎమ్మార్పీ కంటే అధిక ధరకు మద్యం అమ్మినా, బెల్ట్ దుకాణాలకు మద్యం సరఫరా చేసిన తొలిసారి హెచ్చరికగా ఐదు లక్షల రూపాయలు జరిమానా వేసి, రెండోసారి పట్టుబడితే లైసెన్సులు రద్దు చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటనలు చేసినా ఆయన హెచ్చరికలను ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. ఈరోజు మండలి లో బెల్ట్ దుకాణాలపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ప్రభుత్వం ఈ అంశంపై దాటవేసే ధోరణి ప్రదర్శించిందని తెలిపారు. ఎన్ని దుకాణాలను సీజ్ చేశారు, ముఖ్యమంత్రి ఎన్ని సార్లు బెల్ట్ తీశారు అన్న విషయంపై ప్రభుత్వం డైవర్షన్ సబ్జెక్టు తీసుకొని పలాయనం చిత్తగించిందని నర్తు రామారావు అన్నారు. తన నియోజకవర్గంలో ఒడిస్సా రాష్ట్రం నుంచి వస్తున్న మద్యం వివరాలు, నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలు తదితర అంశాలను నివేదిక రూపంలో మండలి చైర్మన్ మోషేన్ రాజు ద్వారా సంబంధిత శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు ఎమ్మెల్సీ అందజేశారు.



## తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**కొత్తూరు, మార్చి 8(వార్త):** కొత్తూరు నీలవేణి అమ్మవారి ఆలయ ( పాతపట్నం అమ్మతల్లి ) ప్రాంగణంలోని తాగునీటి చేతిపంపు కొంతకాలంగా మరమ్మత్తుకు గురైందని సర్పంచ్ పడాల కృష్ణవేణి దృష్టికి రావడంతో వెంటనే సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో చేతిపంపు మరమ్మత్తులు దగ్గరుండి చేయించారు. కార్యక్రమంలో కొత్తూరు -3 ఎంపీటీసీ ప్రతినిధి టొంపల తిరుపతిరావు, చోడవరపు గోవిందరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలతోనే సమాజ నిర్మాణం

**వంగర, మార్చి 8(వార్త):** అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరిని దీవించు, ముఖ్యంగా మహిళలను గౌరవించు పేర్కొంటూ మహిళలతోనే సమాజ నిర్మాణమని రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, విజయనగరం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతిరావు అన్నారు. శనివారం ఆయన వంగరలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలే మహారాణులుగా పేర్కొంటూ సహనమూర్తి, నిత్యస్ఫూర్తి, భూమి కంటే ఎక్కువ భారం మోసే మహిళలకు పాదాభివందనంగా వివరిస్తూ,స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదనియు, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'గా ఆయన వర్ణించారు. ముఖ్యంగా మహిళలు కొవ్వొత్తిలా కరుగుతూ, కుటుంబానికి వెలుగునిస్తూ, కన్నీళ్లనే దాహంగా తీర్చుకుంటూ,కుటుంబమే సర్వస్వంగా జీవించే మహిళలుగా ఆయన అన్నారు.





## గాదెకు అభినందనలు

**వంగర, మార్చి 8(వార్త):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదే శ్రీనివాసులు నాయుడు కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్న విజయనగరం జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం, సంఘ అధ్యక్షులు పెద్దింటి గుణాకర రావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి జి శివకుమార్, కోశాధికారి ఓఎస్పి రావు, వైస్ ప్రెసిడెంట్ సిరిపురం శ్రీనివాసరావు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు బి రామకృష్ణ , చలమూరు రామారావు, కెఎన్ రాజు, ఎస్ఎన్ రాజుగా సబ్బాన సతీష్, రమేష్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బెస్త కామేశ్వరరావుకు ఘన సన్మానం



**మందస, మార్చి 8(వార్త):** మందస మండలం జిల్లుండ గ్రామానికి చెందిన బెస్త కామేశ్వరరావును శనివారం మందసలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మహేంద్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా కామేశ్వరరావు రైతులు పక్షాన సేవలందించారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు హేమారావు చౌదరి, మామిడి మాధవరావు, రాపాక చిన్నారావు, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, శిస్టు బాపుజీ, సీనియర్ న్యాయవాది గుంట పున్నయ్య, బూరగాన రుషేశ్వర రావు, ప్రజాసంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ




**మందస, మార్చి 8(వార్త):** కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళం వాణిజ్య పన్నుల విభాగం (ప్రస్తుతం జీ యస్టీ)లో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బడియా కామరాజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.22,000 విలువగల ఇన్వర్టర్, బ్యాటరీని వితరణ చేశారు. కార్యక్రమంలో దాత తల్లి బి.కమలమ్మ, హెచ్ఎం ఎస్.గణేశ్వరరావు, రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తెప్ప పాండురగారావు, ఉపాధ్యాయుడు గవ్వ భీమారావు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు

## సారా పట్టివేత

**కొత్తూరు, మార్చి 8 (వార్త):** కొత్తూరు మండల పరిధిలోని మెట్టూరు సెంటర్లో ఒక వ్యక్తి వద్ద ఇరవై లీటర్ల సారా పట్టుబడినట్లు కొత్తూరు ఎస్ఐ అమీర్ అలీ తెలిపారు. మెట్టూరు సెంటర్ లో పోలీసు సిబ్బంది తో వాహనాల తనిఖీ చేపట్టగా జొన్నగూడకు చెందిన సవర బుడ్డయ్య వద్ద ఇరవై లీటర్ల సారాను పట్టుకున్నామన్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## నిర్వాసితుల దాహార్తిని తీర్చిన లోతుగడ్డ

**కొత్తూరు, మార్చి 8 (వార్త):** వంశధార నిర్వాసిత గ్రామమైన మెట్టూరు బిట్ - 2 (పాడలి) పంచాయతీకి కొంతకాలంగా తాగునీటి సమస్య ఉండటంతో వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసివరప్రసాద్ తాగునీటి బోర్‌లను కేటాయించారు. శనివారం నూతన బోరు పనులను ప్రారంభించారు. దీంతో నిర్వాసిత గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. లోతుగడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెట్టూరు బిట్ 1,2 ఎం.పి.టి.సి పొడ్డిని సింహాచలం, పెదకోట ఆదినారాయణ, గవర తిరుపతిరావు, ఇసై ప్రశాంత్‌కుమార్, గవర చిట్టిబాబు, గవర దాసు, టంకాల రామారావు, దాసరింకి రమేష్, గవర సుందరనారాయణ, గండివలస రమణ, పెదకోట గోవిందరావు, పొడ్డిని శేషగిరి,బూడిద బంగారి, గూనాపు రాధాకృష్ణ, గవర హరి పొడ్డిని పారినాయుడు, పొడ్డిని కాంతారావు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం : అచ్చెన్న



**విజయవాడ, మార్చి 8(వార్త):** మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మహిళలను మహాశక్తిగా, అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళ సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది తెలుగుదేశం ప్రభుత్వం అని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబునాయుడు గారు స్వయంగా రూపుదిద్దించిన స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యమిస్తూ సంబంధిత నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించారని, తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలి




**పలాస, మార్చి 8(వార్త):** కాశీబుగ్గ పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద ర్యాలీ, అవగాహన సదస్సు మహిళల కోసం నిర్వహించారు. ఆర్థికంగా ఎదగనిచ్చి, పని ప్రదేశాలలో భద్రత, హక్కులు కల్పించిన నాడే మహిళలకు గౌరవం లభించినట్లు అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, పలాస ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు బోనెల గోపాల్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ఢిల్లేశ్వరి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఐటీయూ, ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో జరిగిన మహిళా ర్యాలీనుద్దేశించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు జే భాగ్యలక్ష్మి,కె సుహాసిని, ఆశ యూనియన్ నాయకులు జి.జ్యోతి, మధ్యాహ్నం భోజనం పథకం నాయకులు పి భానమ్మ, బి శశిరేఖ, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు స్వాతి, ఈశ్వరి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.





# అన్నింటా రాణిస్తున్నారు

**- జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్**

**- మహిళలకు అలంకార సామగ్రి అందజేత**

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** ప్రస్తుత ఆధునిక యుగంలో, పోటీ ప్రపంచంలో మహిళలు అన్నింటా ముందుండి రాణిస్తున్నారని జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని గాజులు, ఇతర అలంకార సామగ్రిని డాక్టర్ దానేటి శ్రీధర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో ప్రయోగాల నుంచి సముద్రంలో ఈత కొట్టే వరకు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని ఇది శుభపరిణామన్నారు. ఆరోగ్యకరమైన మనసు ఉంటే అన్ని సక్రమంగా సాగుతాయన్నారు. మహిళలు నిరంతరం పని ఒత్తిడిలో అనారోగ్యం బారిన పడకుండా విశ్రాంతి తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఇంటికి వెలుగు మహిళ అని ఇంటిని చక్కదిద్దే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. మహిళలు కుటుంబ సంక్షేమం కోసం స్వీయ నిర్ణయాలు తీసుకుంటూ ప్రతి విషయంలో నిర్ణయాధికారం తీసుకోవాలన్నారు. ఇంటికి దీపం ఇల్లాలు అనే విషయం గుర్తెరగాలని మహిళలు ఆర్థికంగా ఎదిగి.. వ్యక్తిగత ఆరోగ్యం కోసం వ్యాయామం కోసం సమయం కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. మహిళలు.. మహారాణులు.. ఈ మాట అక్షర సత్యం అని పట్టు పట్టారా సాధిస్తారని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని డాక్టర్ శ్రీధర్ కొనియాడారు.



## తూర్పు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** సృష్టికి మూలం స్త్రీ అని.. స్త్రీని దేవతా మూర్తులుగా కొలిచే సమాజం సుఖశాంతులతో ఉంటుందని శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురంగి మోహనరావు అన్నారు. మహిళ దినోత్సవంలో భాగంగా ఆ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులకు.. సామాజిక సేవకులను సత్కరించారు. సంఘం ప్రతినిధులు డాక్టర్ ఎం.రామజోగినాయుడు, పడాల తమ్మినైదు, అంకడాల తవిటన్న, కురిటి దుర్గారావు, మక్కా శ్రీనివాసరావు, లావేటి సుందరరావు, శాసపు జోగినాయుడు.. రాడ కైలాసరావు, కొమ్ము రమణ మూర్తి, మామిడి క్రాంతి, పతివాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది వాన కృష్ణచంద్‌ను సత్కరించారు.

## - జోయ్ కిడ్స్ ప్లే స్కూల్ లో..




**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళామణుల వేషధారణలో... జాయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ చిన్నారులు ఆకట్టుకున్నారు. శ్రీకాకుళం నగరంలోని పిఎన్ కాలనీలో గల జోయ్ కిడ్స్ ప్లే స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో లిటిల్ స్టార్స్ అంతా కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జోయ్ కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణలో కరస్పాండెంట్ జామి స్రవంతి కిరణ్ ఆద్వర్యంలో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించారు. ప్లేస్కూల్ లోని విధ్యార్థినిలు అంతా కూడా వివిద రకాల వేషధారణలలో మెరిసారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కరస్పాండెంట్ జామి స్రవంతి కిరణ్ మాట్లాడుతూ ఉద్యోగం... వ్యాపారం... రాజకీయం... సేవా రంగం, పారిశ్రామిక, సాంకేతిక రంగాలు ఒకటేమిటి అన్నింటా మహిళలు సత్తాచాటుతున్నారన్నారు. పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారన్నారు. ఇంటిలోనే కాదు అన్నింటా రంగాలలో మేమే మేటి అని చాటుతున్నారన్నారు. పోటీ ప్రపంచంలో దేశ, విదేశాల్లో తమ ప్రతిభను చాటుకుని అనేక రంగాల్లో మహిళలు గుర్తింపు సాధిస్తున్నారన్నారు. సొంత కాళ్లపై మహిళలు నిలబడేందుకు కృషి చేస్తున్నారన్నారు. మరికొందరికి ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఎదుగుతున్నారన్నారు. మహిళలు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తామెంచుకున్న రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోయ్ కిడ్స్ ప్లే స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళలను గౌరవిస్తే సమాజాభివృద్ధి

**పలాస, మార్చి 8(వార్త):** మహిళలను గౌరవిస్తే సమాజాభివృద్ధిని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శనివారంమెప్మా వారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పలాస మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలను గౌరవించినాడు అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. మహిళలకు సమాజంలో భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోగతి చెందినప్పుడు సమాజం అభివృద్ధి సాధ్యపడగలరని అన్నారు. ఈ కార్యక్రమంలోసిటీ మిషన్ మేనేజర్ పి మోహన్ రావు, టి ఎల్ ఎఫ్ఓబీలు, ఆర్పీలు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట మగ్గూరులో



**వంగర, మార్చి 8(వార్త):** మెట్ట మగ్గూరులో వైద్యాధికారి సిరికి జ్యోతి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెల్త్ సిబ్బందితో ఘనంగా ర్యాలీ జరిపారు. అనంతరం గ్రామంలో రామాలయం వద్దను సమావేశం లో ఆమె మాట్లాడారు. మహిళలందరూ సమానత్వం కోసం పోరాడాలని, అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాలని , ప్రతీ మహిళ పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలియజేశారు. మహిళలను గౌరవించడం తరతరాలుగా వస్తున్న భారతీయ సంప్రదాయమని, జాతి ఖ్యాతిని ఇనుమడింప చేయాలన్నారు. పరిపాలన రంగంలో కూడా ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని అన్నారు. మహిళల పట్ల ఉన్న వివక్షతను తొలగించి మహిళా రక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందిస్తున్నటువంటి ప్రభుత్వాలను అభినందిస్తున్నట్లు చెబుతూ, ఈ రోజుకి కూడా మహిళా శిశు భ్రూణ హత్యలు జరుగుతూ ఉండడం ఆందోళన కలిగిస్తుందని దీనిని అరికట్టడంలో ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ వెంకన్న, ఆకార్యకర్త బంకురు రమ, ఎన్ రుక్మిణి, అంగన్వాడి హెల్త్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా మహిళా దినోత్సవం..

**పలాస, మార్చి 8(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జే వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి పాల్గొని, మహిళా సాధికారత, ప్రతిభకు గౌరవప్రదంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు మ్యూజికల్ చైర్, మెహందీ అలంకరణ, పాటల పోటీలు వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి, వారి శ్రమను స్ఫూర్తిదాయకంగా గుర్తించారు. కళాశాల ప్రథమ మహిళా ప్రిన్సిపాల్ జె. వెంకటలక్ష్మిని అధ్యాపకులు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పిడి మధు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా మేలుకో...జగతిని ఏలుకో..

**- గొండు స్వాతిశంకర్**

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** దేశ ప్రథమ పౌరురాలిగా ద్రౌపది ముర్ము ఓ మహిళ ఉందని, దేశ ఆర్థిక ప్రణాళికలను సక్రమ మార్గంలో నడిపిస్తూ ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ఓ మహిళగా ఉన్నారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలంతా మేలుకొని... జగతిని ఏలే స్థాయికి ఎదగాలని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్ ఆకాంక్షించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో జీఎన్వీ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని త్రీకె రన్ అండ్ వాక్ శనివారం నిర్వహించారు.ఈ రన్‌కు ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో మహిళలు రంగాల్లో పట్టు సాధించి.. రాణించాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడి శెట్టి జయంతి మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని, తెలిపారు. డాక్టర్లు పైడి సింధూర, కింజరాపు షర్మిళ మాట్లాడుతూ మహిళలు వృత్తి, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమై ఆరోగ్యాన్ని పూర్తి విస్మరిస్తున్నారని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జీఎన్వీ ఎండీ బోయిన నిర్మల, సంయుక్త మాట్లాడుతూ మహిళలకు ఓర్పు, సహనం, అణుకువలు ఆభరణాలతో సమానమని, ఆ సుగుణాలు కలిగిన మహిళలు ఎప్పుడూ అందంగా కన్పిస్తుంటారని చెప్పారు. అనంతరం త్రీకె వాక్‌లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ముందుగా ప్రముఖ కూచిపూడి నృత్య దర్శకురాలు నీరజా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వినాయక ప్రార్థన, మహిళా దినోత్సవం గీతాలు కళాకారులు నృత్యాలు చేశారు. కార్యక్రమం చివరిలో జీఎన్వీ జ్యూయలర్స్, వందన గార్మెంట్స్ సిబ్బంది పలు సినీగీతాలకు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీఈటీలు సాంబమూర్తి, వెంకటరమణ, జెసీఐ మెయిన్ బెందాళం వరలక్ష్మి, తమ్మినేని ఉషారాణి, యోగా టీచర్ తంగి స్వాతి పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.




**విజేతలు వీరే :**

**30 సంవత్సరాల లోపు విభాగంలో...**

పైడి వసంత (ప్రథమ), ఎస్ శార్వాణి (ద్వితీయ), మెరీ గ్రెస్ (తృతీయ), సీహెచ్ భార్గవి (నాలుగో), జి దివ్య (ఐదో), హెచ్ కల్పన (ఆరో), వి సంధ్యారాణి (ఏడో) స్థానాలను సాధించారు.

**30 నుంచి 40 ఏళ్ల విభాగంలో...**

వి నాగమణి (ప్రథమ), అరుణకుమారి (ద్వితీయ), బి. కృష్ణకుమారి (తృతీయ), పి లక్ష్మీ ప్రసన్న (నాలుగో), ఎం రోజా (ఐదో), జి. సూర్యకుమారి (ఆరో), కె అశ్విని (ఏడో) స్థానాలను సాధించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## మహిళలకు ఘన సన్మానం

**మందస, మార్చి 8(వార్త):**మహిళలంతా సామాజికంగా, ఆర్థికంగ, మానసికంగా అవగాహన పెంచుకొని రాణించాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు కోరారు. శనివారం స్థానిక మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల సమాఖ్య సిబ్బంది, వి.ఓ.ఏ.లు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.








### 31వ డివిజన్‌లో..

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** శ్రీకాకుళం లోని 31 డివిజన్ పరిధి స్థానిక చర్చ్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవము ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక టిడిపి డివిజన్ ఇంచార్జ్ విభూది సూరిబాబు పాల్గొని వివిధ రంగాల్లో ప్రముఖులైన మహిళలను గౌరవించారు. మహిళలను ఎక్కడ గౌరవిస్తారో అక్కడ దేవతలు ఉంటారని మన శాస్త్రాలు చెబుతున్నాయని ముఖ్య వక్తలు వివరించారు. విభూది సూరిబాబు మాట్లాడుతూ మహేష్ గౌరవించుకోవడం మన సాంప్రదాయమని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను డివిజన్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సన్మా నం పొందిన వారిలో ఉపాధ్యాయురాల్లు శశికళ, అన్నపూర్ణ, జ్యోతి ఫెదరిక్, నాగరత్నం, బాలమణి , అన్నె రోజ్, అంగన్వాడి కేర్ టేకర్ ప్రమీల తదితరులు ఉండగా, నిర్వాహకులు ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ నాయకులు గంజి ఆర్ ఎజ్రా, పి.అప్పన్న, మోహనరావు కె ఎన్ మూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలి

**మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి**

**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** ఆర్థిక స్వాలంభన దిశగా ప్రతి మహిళా ఉన్నత విధ్యాధికురాలు కావడంతోపాటు ఏదో ఒక రంగంలో రాణించాలని ఆ దిశగా మీరు ఎంచుకున్న మార్గం ఆదర్శణీయమని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అకాంక్షించారు. ప్రముఖ కాస్మోటలాజిస్ట్ ప్రిస్కిల్లా గిరిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రాండ్ హెూటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతితో పాటు మహిళా వైద్యురాలు డాక్టర్ సింధూర, పెన్నింటి రజనీ సాయిలు పాల్గొన్నారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అందజేసారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. డ్యాన్సులు, ఆటపాటలతో మహిళలు సందడి చేసారు. బ్యుటిషియన్లుగా మీరు ఎంచుకున్న మార్గం ఆదర్శణీయమని ప్రతి వ్యక్తిలోనూ సాధించాలనే తపన, ఆశయం, ఎంతో గొప్పదిగా ఉంటుందని పురుషులకు ధీటుగా మహిళలు సైతం నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని మహిళలు ఆర్థికంగా స్థిరపడాలన్నారు. మీరు ఎంచుకున్న రంగంలో విజయం సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎం.వి. పద్మావతి అకాంక్షించారు. కార్యక్రమంలో స్టార్ బ్యూటీస్ పాల్గొన్నారు.




# ఘనంగా మహిళా దినోత్సవం



**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చౌదరి సత్యనారాయణ కాలనీలో స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు–మహిళల కర్తవ్యాలు అనే అంశంపై సభ నిర్వహించారు. స్త్రీ విముక్తి సంఘటన శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి టి.అరుణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు జరిపిన చరిత్ర పోరాటాలను గుర్తు చేసుకుని ఈనాడు పెరుగుతున్న విష సంస్కృతి, మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సరస్వతి గారు మాట్లాడుతూ మహిళలకు మరింత భద్రత కల్పించాలని, ఆ విధంగా ప్రభుత్వాలు చేయకపోతే మహిళలు పోరాడి సాధించుకోవాలని అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ప్రపంచ సామ్రాజ్యవాద, భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా జరుగుతున్న అన్ని పోరాటాలలో మహిళలు పాల్గొవాలని, ఆ పోరాటాలు విజయం సాధించినప్పుడు మాత్రమే మహిళలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.తవిటమ్మ, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, ప్రజా సాహితీ పత్రిక ఎడిటర్ పిఎస్ నాగరాజు, జన సాహితీ సభ్యులు కే మోహన్, జన సాహితీ సభ్యులు, సదా శివుని శంకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. మహిళలు 200 మంది పాల్గొని సభను విజయవంతం చేశారు. సభ అనంతరం చౌదరి సత్యనారాయణ కాలనీ నుండి పిఎన్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించి మార్చి 8 సంబరాల దినం కాదు మహిళల పోరాట దినమని చాటి చెప్పారు.

**పలాస, మార్చి 8(వార్త):** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, బొడ్డపాడు గ్రామంలో శనివారం అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు కామ్రేడ్ పోతనపల్లి సుందరమ్మగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉద్దేశించి మాట్లాడారు. అంతరజాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దీనిని ఐక్యరాజ్యసమితి గుర్తించి, ఏటా నిర్వహిస్తుందిని, దీని పుట్టుకకు బీజాల 1908 లో పడ్డాయి. తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో అనేక వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909 వ సంవత్సరములో జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన కార్ల జెట్కిన్ అనే ఒక మహిళ కోపెన్ హెగిన్ నగరంలో 1910 లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్స్ సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100ల మంది మహిళా ప్రతినిధులు కార్ల జట్కిన్ ప్రతిపాదించిన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు. స్కీమ్ వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలిని, భూమి లేని నిరుపేదలకు భూమి, ఇళ్లు లేని వారికి ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలిని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు 600 రూపాయలు కనీస వేతనం అందించి సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలి. మహిళలపై అణచివేత, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. సమాన పనికి సమాన వేతనం, సమాన హక్కులకు సమాన అవకాశాల కోసం పోరాడుదాంని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళ కిచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిల కమలమ్మ, వరలక్ష్మి, రాజులమ్మ, ఉమా, కామాక్షమ్మలు పాల్గొన్నారు.





## గిరిజన గ్రామాల్లో మహిళా దినోత్సవం

**మందస, మార్చి 8(వార్త):** మందస మండలంలోని గిరిజన గ్రామలైన చాపరాయి, కొండల్లోగాంలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐప్వా ఆధ్వర్యంలో జరిగింది. గిరిజన మహిళలకు చైతన్య పరిచి, మహిళల ప్రాధాన్యతను ప్రచారం చేశారు. ఈ రోజు మన రోజని, మనందరి రోజని.. అదే మహిళల దినమని, మనకంటూ ఈ సమాజంలో అన్ని రంగాల్లో సమానమైన హక్కులు కలిగి ఉన్నామని ఐప్వా జిల్లా మహిళా అధ్యక్షురాలు కోనారి ఈశ్వరమ్మ చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు గడిచినా, నేటికి మహిళకు మంచి రోజంటూ లేదని, స్వతంత్రంగా బ్రతుకే హక్కు కల్పించలేని ప్రభుత్వాలు మనకు పాలకులైనందుకు సిగ్గుగా ఉందన్నారు. హక్కులు సాధించాలంటే మనందరం ఐక్యత అవ్వాలని పిలుపునిచ్చారు. జీడి కార్మికుల సమస్య లు చాలా ఉన్నాయని, కేజికి 28రూపాయలు నుండి 35రూపాయల వరకు అందరికీ సమానంగా ఇవ్వకుండా చెల్లిస్తున్నారన్నారు. భవిష్యత్ కార్యాచరణకై కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వర్ధిల్లాలని మహిళలు నినదించారు. కార్యక్రమంలో రూపావతి, గురువారమ్మ, సీతమ్మ, గౌరమ్మ, పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ సమాజానికి అమ్మగా ఉండాలి



**శ్రీకాకుళం, మార్చి 8(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆద్వర్యంలో నడుపబడుతున్న శాంతా కల్యాణం అనురాగ నిలయం సివి నాగజ్యోతి ఆనంద నిలయం మరియు రెడ్ క్రాస్ అండర్ లో నడపబడుతున్న ఆటిజం సెంటర్లోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరుపబడినవి . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సి.వి. పద్మావతి గారు పాల్గొని అనాథ పిల్లలకు మరియు వృద్ధులకు సేవలు అందిస్తున్న మహిళా మూర్తులకు మరియు మాటలు సరిగా రాని పిల్లలకు మాటలు నేర్పించడమే ధ్యేయంగా ఆటిజం సెంటర్ డాక్టర్స్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి స్త్రీలు ఈ సమాజాన్ని శక్తిగా ఉండాలని మరియు సమాజ శ్రేయస్సులో మహిళలు ముందు ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, కోశాధికారి కే దుర్గ శ్రీనివాస్, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ నిక్కు అప్పన్న, పి. వైకుంఠ రావు మరియు అనురాగ నిలయం ఉద్యోగ సిబ్బంది శ్రీమతి లలిత కుమారి ,శ్రీమతి ఆషాకిరణ్, సాయి సుధాకర్ మరియు ఇతర ఉద్యోగ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినిలకు సన్మానం

**వంగర, మార్చి 8(వార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయలను శనివారం స్వీట్ బాక్సలు తదితరులు యాజమాన్యం అందజేసి సన్మానించారు. అనంతరం హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఈశ్వర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమితోపాటు సమస్త ప్రకృతినీ స్త్రీమూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు మన భారతీయులుగా వర్ణించారు.మాతృదేవోభవ అని దైవంగా పూజిస్తాం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగమంటూ ఉండదంటే అతిశయోక్తి కాదన్నారు.తల్లిగా గృహిణిగా స్త్రీలు అందించే సేవలుఅమూల్యమైనవిగాను, వెల కట్టలేనివి అన్నారు. మన పాఠశాల లో కూడా ఎంతో సహనం తో అత్యుత్తమ భోదనా పద్ధతులు ఉపయోగిస్తూ చిన్నారుల కు విలువలు తో కూడిన విద్యను భోదిస్తూ ఎంతో మంది విద్యార్థులు ను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దుతున్న మన పాఠశాల మహిళాఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ప్రశంశనీయంగాపేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో అన్ని రంగాల్లో దూసుకుపోతున్న ధీర వనితలందరికీ మరో ఒక్కసారి వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల తరపున మీ అందరికీ అంతర్జాతీయమహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546